

అమలాపురం | **ఉష్ణోగ్రతలు**

గరిష్ఠం : 35

కనిష్ఠం : 29



అమలాపురంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీ హరీష్, ఎమ్మెల్యేలు ఆనందరావు, సత్యానందరావు



రామచంద్రపురంలో టీడీపీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేస్తున్న మంత్రి సుభాష్ తదితరులు



మండపేటలో కేక్ కట్ చేసి జనసేన ఇన్‌చార్జి లీలాకృష్ణకు తినిపిస్తున్న ఎమ్మెల్యే జోగేశ్వరరావు

ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

అమలాపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): చంద్రబాబు దార్శనికతకు ప్రపంచంలోని ఎందరో మేధావులు హ్యాట్సాఫ్ చెబుతున్నారని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, బండారు సత్యానందరావు అన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోను సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని టీడీపీ కార్యాలయంవద్ద టీడీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి అధ్యక్షతన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. తొలుత టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యంతోపాటు టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి అనంతకుమారి కేక్‌ను కట్‌చేశారు. పేదలకు నూతనవస్త్రాలు, చీరలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, నాయకులు నామన రాంబాబు, మోకా ఆనందసాగర్, ఆకుల రామకృష్ణ, రుద్రరాజు పద్మరాజు, మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, పాలమూరి ధర్మపాల్, దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, పెచ్చెట్టి విజయలక్ష్మి పాల్గొన్నారు.



పేదింటికి.. గడువు!

ఇళ్లకు మరో పది రోజులే దరఖాస్తుల స్వీకరణ

- సొంతింటికి దరఖాస్తుల వెల్లువ
- ఉమ్మడి జిల్లాలో 44,354
- కాకినాడలో అత్యధికం 18,500
- కోనసీమ జిల్లా 13,754
- తూర్పుగోదావరి 12,200
- 95 శాతం మందికి సొంత స్థలమే
- ఇప్పటికే వడపోత వేగవంతం
- తహశీల్దార్ల పొజిషన్ సర్టిఫికెట్లు
- కేంద్రం నుంచి అనుమతులు
- ఇంటికి రూ.2.50 లక్షల సాయం

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

సొంతింటి కల నెరవేర్చుకునేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా పేదలు భారీగా ప్రభుత్వానికి దరఖాస్తులు చేశారు. వేలాది మంది సచివాలయాల ద్వారా వినతులు అందించారు. తమకు సొంత స్థలం ఉందని, ఇంటి నిర్మాణానికి సాయం చేయాలంటూ విన్నవించారు. ఇలా ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో 44,354 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో అత్యధికంగా కాకినాడ జిల్లాలో 18,500 మంది ఉన్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 13,754, తూర్పుగోదావరిలో 12,200 దరఖాస్తులు వెల్లువెత్తాయి. మరో పది రోజుల్లో దరఖాస్తుల దాఖలుకు గడువు ముగియనున్న నేపథ్యంలో ఇంకో నాలుగు వేల మంది వరకు వినతులు పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. మరో పక్క ఉమ్మడి జిల్లాలో నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో నివాసం ఉంటూ సొంతింటి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి దాదాపు ఇళ్లు మంజూరైనట్లేనని అధికారులు చెబుతున్నారు. నగరాలు, పట్టణాల పరిధిలో ఇళ్లకు కేంద్రం నేరుగా ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నందున లబ్ధిదారులకు వేగంగా నిధులు రానున్నాయి.

95 శాతం స్థలం ఉన్నవారే..

దరఖాస్తుదాల్లో 95 శాతం మంది తమకు సొంతంగా ఇంటి స్థలాలు ఉన్నట్టు ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో వీరికి సొంత స్థలం ఉన్నట్టు ఆయా మండలాల తహశీల్దార్లతో పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లను అధికారులు తీసుకుంటున్నారు. ఇప్పటికే సగానికిపైగా దరఖాస్తులకు సంబంధించి ప్రక్రియ ముగిసింది. మరో పక్క వచ్చిన దరఖాస్తుల్లో నిబంధనల ప్రకారం ఉన్న వాటిని లబ్ధిదారుల యాప్‌లో అధికారులు నమోదు చేస్తున్నారు. గతంలో వీరు ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రభుత్వం నుంచి స్థలం లేదా ఇళ్లు పొంది ఉన్నారా? లేదా? అనేది గుర్తించే ప్రక్రియ త్వరలో మొదలు పెట్టనున్నారు. అర్హుల జాబితాకు సంబంధించి వడపోత పూర్తయితే వాటిని కేంద్ర ప్రభుత్వ హౌసింగ్ వెబ్‌సైట్‌లోను పట్టణం, గ్రామీణ ప్రాంతం విభాగంలో అప్‌లోడ్ చేయనున్నారు. దరఖాస్తు చేసుకున్న ఒక్కో లబ్ధిదారుడు పథకానికి అర్హత సాధిస్తే ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.50 లక్షలు మంజూరు చేయనుంది.ఇందులో కేంద్రం వాటా రూ.1.50 లక్షలు. దరఖాస్తుదారులకు సొంత స్థలం ఉంటే సాధ్యమైనంత వేగంగా పథకం పురోగతి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. దరఖాస్తుదారులు భారీగా క్యూకట్టడంతో వేగంగా ఇళ్ల నిర్మాణాలు సాగేలా కనిపిస్తున్నాయి.

నెలాఖరు వరకూ అవకాశం..

పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం చకచకా అడుగులు వేస్తోంది. సచివాలయాల ద్వారా గతేడాది నవంబరు ఆఖరు నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సొంత స్థలం ఉన్న వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసి నిధులు మంజూరు చేస్తామని తెలిపింది.ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా 43,737 మంది దరఖాస్తులు చేసుకున్నట్టు అధికారులు తేల్చారు.అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలంలో 3 వేలు, గోపాలపురం 1600,రాజానగరం మండలంలో 1,200 మంది వరకు పేదలు దరఖాస్తు చేసుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో అత్యధికంగా కాట్రేనికోన మండలంలో 1,024,ఉప్పలగుప్తం 1,006, ఐ.పోలవరం 904, అయినవిల్లి 859, అంబాజీపేట 850, అమలాపురం 846, అత్యల్పంగా మండపేటలో 67 దరఖాస్తులు వచ్చాయి.కాకినాడ అర్బన్ పరిధిలో అత్యధిక దరఖాస్తులు వచ్చాయి.ఈ నెలాఖరుతో దరఖాస్తుల గడువు ముగియనుంది.

వీళ్ల ఇళ్లకు ఢోకా లేదు..

ఉమ్మడి జిల్లాలో కుడా, రుడా, అముడా పరిధిలోకి వచ్చే దరఖాస్తులకు సంబంధించి అర్హులకు దాదాపు ఇళ్లు మంజూరైనట్లేనని అధికారులు చెబుతున్నారు. వీటి పరిధిలో ఇళ్లకు పూర్తిగా కేంద్రమే నిధులు ఇవ్వనుంది. దీంతో నిధుల సమస్య వచ్చే అవకాశం లేదు. అటు గ్రామీణప్రాంతాల్లో ఇళ్లకు సంబంధించి రాష్ట్ర వాటా నిధులు ఎక్కువగా అవసరం ఉంది. ఈ నేపథ్యంలో వీటి మంజూరుకు సైతం అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు.

నాడంతా అస్తవ్యస్తం

వాస్తవానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వం జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో పేదలను నిలువునా ముంచేసింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 3.06 లక్షల మందిని పేదల ఇళ్లస్థలాలకు అర్హులుగా గుర్తించింది. వీరందరికీ 7,610 ఎకరాలు అవసరమవుతాయని నిర్ధారించారు.రెండు వేల ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా మిగిలిన 5,610 ఎకరాల ప్రైవేటు భూములను రూ.2,200 కోట్లకు పైగా వెచ్చించి కొనుగోలు చేసింది. అయితే పేదల ఇళ్లస్థలాలకు అనువైన ప్రాంతాలు కాకుండా కేవలం స్థానిక అధికార పార్టీ నాయకులకు ఆర్థికంగా కలిసి వచ్చే.. ఎందుకూ పనికి రాని భూములను అధిక ధరలకు కొనుగోలు చేశారు. ఆయా స్థలాల్లో 1,540 వరకు లేఅవుట్లు వేశారు.ఇందులో వెయ్యికిపైగా లేఅవుట్ల వరకు వర్షాలకు తరచూ నిండా మునిగిపోయేవి.150 ఎకరాల కరప సెంట్రల్ లేఅవుట్ దగ్గర నుంచి,జగన్ ప్రారంభించిన కొమరగిరి లేఅవుట్,రాజమహేంద్రవరానికి సమీపంలోని ఆవ భూములు,మండపేట, రామచంద్రపురం, కడియం, పిఠాపురం, సామర్లకోట, గొల్లప్రోలు, కాకినాడ, పెద్దాపురం, జగ్గంపేట, గోకవరం,పెదపూడి ఇలా అనేక మండలాల్లో మునిగిపోయిన పరిస్థితి.వీటిలోనే లబ్ధిదారులు తమకు ఇచ్చిన పట్టాల్లో ఇళ్లు కట్టుకోవాలని ప్రభుత్వం ఒత్తిడి తెచ్చింది.గత వైసీపీ ప్రభుత్వంలో ఇళ్ల పథకం అస్తవ్యస్తంగా మారిన నేపథ్యంలో ఇప్పుడు ఆ తప్పులు లేకుండా అధికారులు పథకాన్ని పక్కాగా అమలు చేయనున్నారు.లబ్ధిదారులంతా ఇళ్లు కట్టుకునేలా పర్యవేక్షించనున్నారు.



థాంక్యూ సీఎం సార్!

చంద్రబాబు వచ్చారు..డీఎస్సీ ఇచ్చారు

- మెగా డీఎస్సీ నోటిఫికేషన్
- ఉమ్మడి జిల్లాలో 1241 పోస్టులు
- ఏడేళ్ల తర్వాత విడుదల
- గత వైసీపీలో ఆ ఊసే లేదు
- అభ్యర్థుల ఆనందం

(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

ఉపాధ్యాయ నిరుద్యోగ అభ్యర్థులకు సీఎం చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక కానుక ఇచ్చారు. ఎన్నాళ్లగానో ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం విడుదల చేశారు. ఏడేళ్లుగా ఈ ప్రకటన కోసం ఉపాధ్యాయ నిరుద్యోగ అభ్యర్థులు ఎదు రు చూస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి స్కూల్ ఎడ్యుకేషన్ పోస్టులు 1241 భర్తీ చేయనుంది. వాస్తవానికి 2018లో డీఎస్సీ చివరి నోటిఫికేషన్ విడుదలైంది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం సుమారు ఆరు వేల పైచిలుకు పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. దీంతో పెద్దఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. పోస్టుల సంఖ్య తక్కువగా ఉండ డంతో అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో వైసీపీ సర్కారు డీఎస్సీ పరీక్షనిర్వహించలేదు. ఇంతలో ఎన్నికలు కోడ్‌అమల్లోకి రావడంతో నియామక ప్రక్రియకు బ్రేక్ పడింది. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగానే సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం డీఎస్సీ పోస్టుల భర్తీ ఫైల్‌పై సంతకం చేశారు. ఇచ్చిన మాట ప్రకారమే.. సీఎం చంద్రబాబు ఆయన జన్మదినం రోజున డీఎస్సీ నోటిఫికేషన్‌పై విడుదల చేయడంపై ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు అంటూ పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. 'బాబు ష్యూరిటీ.. జాబు గ్యారంటీ' అని డీఎస్సీ అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి తెలుగు 65, ఫిజికల్ సైన్స్ 71, బయోలాజికల్ సైన్స్ 103, సోషల్ స్టడీస్ 132, వ్యాయామ విద్య 210, ఎస్జీటీలు డీఎస్సీ ద్వారా భర్తీ కానున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ్‌కు సంబంధించి ఫిజికల్ సైన్స్ 3, బయోలాజికల్ సైన్స్ 4, స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ విద్య 1 ఎస్జీటీలు 104, మొత్తం 112 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ప్రత్యేక విద్యకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 13 టీజీటీలు, మూడు పీఈ టీలు, 15 ఎస్జీటీలతో కలిపి మొత్తం 31 పోస్టులు భర్తీకానున్నాయి. డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిరుద్యోగులకు ఊపిరిచ్చింది..



మండపేట, ఆంధ్రజ్యోతి: నేను 2005లో బీకాం బీఈడీ చేశా. ఇపుడు నా వయస్సు 41 ఏళ్లు. గతంలో రెండుసార్లు ప్రయత్నించా. ఎన్నికల్లో హామీ మేరకు కూటమి ప్రభుత్వం డీఎస్సీ మెగా నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులకుఊపిరినిచ్చింది.

- ఇల్లూరి కామేశ్వరరావు, తాపేశ్వరం, మండపేట

నిరుద్యోగులకు వరం



అంబాజీపేట, ఆంధ్రజ్యోతి: ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం నెలల సమయంలోనే నిలబెట్టుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ ఓ వరం. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అభ్యర్థుల కల నేరవేరబోతోంది.

-కొర్లపాటి వెంకటేశ్వరరావు, అంబాజీపేట

ఆనందంగా ఉంది



రావులపాలెం,ఆంధ్రజ్యోతి: డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎన్నాళ్లనుంచోఎదురుచూస్తున్నాం. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే డీఎస్సీ విడుదల చేస్తుండడంతో మా కల నెరవేరుతున్నందుకు ఆనందంగా ఉంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌లకు కృతజ్ఞతలు

-తరిట్ల విమల, డీఎస్సీ అభ్యర్థి, రావులపాలెం

సరైన సమయంలో నోటిఫికేషన్



ముమ్మిడివరం,ఆంధ్రజ్యోతి: ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం డీఎస్సీ భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. సరైన సమయంలో నోటిఫికేషన్ ఇచ్చారు. కొన్ని సబ్జెక్టులకు పోస్టులను పెంచి నోటిఫికేషన్ ఇచ్చి ఉంటే బాగుండేది.

-కె.రాంబాబు, తెలుగు పండిట్, ముమ్మిడివరం మండలం(బీఈడ్ అభ్యర్థి)

ఎన్నో ఏళ్ల కల నెరవేరింది



పి.గన్నవరం, ఆంధ్రజ్యోతి: ఎన్నో ఏళ్ల కలను నేటికి కూటమి ప్రభుత్వం ద్వారా నెరవేరబోతుంది. 2018 టీడీపీ హయాంలో డీఎస్సీ నోటిఫికేషన్ వేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మెగా డీఎస్సీని ప్రకటించడం ఆనందంగా ఉంది.

-ఉందుర్తి భార్గవి, ముంగండపాలెం, పి.గన్నవరం

24 నుంచి అటల్ సమ్మర్ బూట్ క్యాంపు

అమలాపురంరూరల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): అమలాపురం రూరల్‌లోని పేరూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 24 నుంచి 3రోజులపాటు అటల్ సమ్మర్ బూట్‌క్యాంప్ నిర్వహించనున్నట్టు డీఈవో డాక్టర్ షేక్ సలీంబాషా తెలిపారు. శాస్త్రీయత, కృషి ఆధారిత బోధన వైపు ముందడుగు వేసేలా సమ్మర్ గ్రూప్ క్యాంప్ నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ మేరకు ప్రచార గోడపత్రికను హబ్‌స్కూల్ కోఆర్డినేటర్ పద్మావతితో కలిసి ఆవిష్కరించారు. జిల్లాలోని 45 అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌ను మరింత మెరుగుపరిచి వచ్చే విద్యాసంవత్సరానికి సిద్ధం చేస్తామని డీఈవో అన్నారు. జిల్లాసైన్స్‌అధికారి సుబ్రహ్మణ్యం, పాఠశాల హెచ్‌ఎం కడలి శ్రీనివాస్ పర్యవేక్షణలో క్యాంపు నిర్వహిస్తారు.జిల్లానలుమూలలనుంచి ఎంపిక చేసిన హబ్, స్పోక్‌పాఠశాలల ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామన్నారు. ప్రతి స్పోక్ స్కూల్‌నుంచి ఒక ఉపాధ్యాయుడు, ఐదుగురు విద్యార్థులు, హబ్ స్కూల్‌నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు, పదిమంది విద్యార్థులు శిక్షణలో పాల్గొంటారన్నారు. బూట్ క్యాంప్‌నకు పూణేలోని విజ్ఞాన ఆశ్రమం ద్వారానోడల్ టీచర్‌ను నియమించారన్నారు. భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శిక్షణకు సహకారం అందిస్తారన్నారు.

23న టెన్త్ ఫలితాలు

అమలాపురం టౌన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఈనెల 23న పదో తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేస్తామని డీఈవో డాక్టర్ షేక్ సలీంబాషా తెలిపారు. పరీక్షా ఫలితాలు లీప్ యాప్‌లో పాఠశాలల వారీగా విడుదల చేస్తామని ఆయన అన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

అమలాపురం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సోమవారం జరుగుతుందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

నిలిచిన నిర్మాణం

- సగంలోనే ఆగిన సచివాలయ భవన నిర్మాణాలు
- నిధులు లేక చేతులెత్తేసిన కాంట్రాక్టరు



అల్లవరంలో అసంపూర్తిగా ఆగిన సచివాలయ భవన నిర్మాణం

అల్లవరం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయాల భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఆగిపోయాయి. సగంలోనే ఆగిన సచివాలయ భవన నిర్మాణాలకు ఎప్పుడు మోక్షంకలుగుతుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. అల్లవరం మండలంలో మొత్తం 24 సచివాలయ భవన నిర్మాణాలు చేపట్టగా వాటిలోనే తొమ్మిది భవన నిర్మాణాలు పూర్తయి మిగిలిన 15 భవన నిర్మాణాలు పూర్తికాకుండానే రెండేళ్లుగా సగంలోనే ఆగిపోయాయి. అల్లవరం-1, 2, దేవగుప్తం, బెండమూర్లంక, కొమరగిరిపట్నం-2, 3, తుమ్మలపల్లి, గూడాల, గోడి, మొగళ్లమూరు, బోడసకుర్రు-1 సచివాలయాల భవన నిర్మాణాలు నిధులు లేక ఆగిపోయాయి. వీటి నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాక చేతులెత్తేశారు. కొన్ని సచివాలయాలకు సొంత భవనాలు లేక ఇతర భవనాల్లో సర్దుకుపోతున్నాయి. అల్లవరంలో రూ.43.6 లక్షల నిధులతో చేపట్టిన సచివాలయ భవన నిర్మాణం నిధులు లేక ఆగిపోయింది. కొన్ని సచివాలయాలు రూ.40లక్షల చొప్పున పాత భవనాలపై రూ.25లక్షల చొప్పున సచివాలయ భవన నిర్మాణాలు చేపట్టారు. గత వైసీపీ పాలనలో ప్రారంభించిన సచివాలయ భవన నిర్మాణాలు రెండేళ్లుగా నిర్మాణాలు పూర్తికాక నిధులు లేక ఆగిపోయాయి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో సచివాలయ భవన నిర్మాణాలకు ఎప్పటికి మోక్షం కలుగుతుందోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

మెగా డీఎస్సీ విడుదలపై హర్షం

అమలాపురం టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మెగా డీఎస్సీని కూటమి ప్రభుత్వం ప్రకటించడంపట్ల ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ కోనసీమ జిల్లాశాఖ అధ్యక్షుడుబ షబ్బీర్ హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి శాన్వాజ్‌హుస్సేన్ మజింద్రాణిలు హర్షం ప్రకటించారు. కొన్నేళ్లుగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగులను నిరాశపరిచి విద్యాశాఖను నిస్తేజం చేశారని విమర్శించారు. నిర్వీర్యమైన విద్యాశాఖ పాలనా విధానాన్ని మారుస్తూ ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీ ప్రకటనను విడుదల చేయడం అభినందనీయమన్నారు. నిరుద్యోగ ఉపాధ్యాయ బృందం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా ప్రచురణ

7

భీమేశ్వరస్వామికి 108 బంగారు పుష్పాల సమర్పణ

రేపు అన్ని పాఠశాలల్లో ప్రపంచ ధరిత్రి దినోత్సవం: సమగ్ర శిక్ష సీఎంవో

అమలాపురం రూరల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఈనెల 22న జిల్లాలోని అన్నిపాఠశాలల్లో ప్రపంచ ధరిత్రి దినోత్సవం జరుగుతుందని సమగ్ర శిక్ష సీఎంవో బొరుసు వీవీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ మేరకు సమగ్ర శిక్ష ప్రాజెక్టు నుంచి ఉత్తర్వులు అందాయన్నారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందిస్తామన్నారు. ఇప్పటికే పాఠశాలల్లో ఎకో క్లబ్స్ ఏర్పాటు చేశామని, ప్రతి విద్యార్థి పర్యావరణం కోసం జీవించడం నేర్చుకోవాలన్నారు. సాంకేతిక విధానాల ద్వారా పర్యావరణం పట్ల అవగాహన పెంపొందించేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. పాఠశాలలోని ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ సభ్యులైన ఉపాధ్యాయులు తరగతులవారీగా విద్యార్థులను విభజించి ప్రాంగణంలో పెంచిన మొక్కలపై సమగ్ర అవగాహన కల్పించాలన్నారు. సాంకేతిక విధానాలు, పర్యావరణ విద్యను సమ్మిళితం చేయడం ద్వారా విద్యార్థులకు ప్రకృతిపై అవగాహన పెరగడంతోపాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చునన్నారు. ధరిత్రి దినోత్సవంలో భాగంగా భూమాత గొప్పదనాన్ని విద్యార్థి స్థాయి నుంచి అవగాహన పెంపొందించాలని సూచించారు. సారవంతమైన భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటితరం విద్యార్థులపై ఉందన్నారు. ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వస్తువులను ఇష్టానుసారంగా వాడి పారేయడంవల్ల ఆ వ్యర్థాలతో భూమి పొరలు నిండిపోవడంవల్ల భవిష్యత్తుతరాలకు జరిగే నష్టాలను తెలియచేయాలన్నారు. భూసారాన్నికాపాడుకునేందుకు ప్రకృతిసేద్యాన్ని చేపట్టేలాఆయా ప్రాంతాల్లోని రైతులను ప్రోత్సహించే దిశగా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలన్నారు.



అమలాపురంలో బైబిలు మిషను ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

ఘనంగా క్రీస్తు పునరుత్థాన దినం

- జిల్లావ్యాప్తంగా ఈస్టర్ వేడుకలు
- సమాధుల వద్ద కుటుంబీకులకు నివాళులు

జిల్లావ్యాప్తంగా క్రీస్తు పునరుత్థాన దినం ఘనంగా జరిగింది. క్రైస్తవులు పట్టణాలు, గ్రామాల్లో కొవ్వొత్తులతో భారీ ర్యాలీలు నిర్వహించారు. కొందరు మరణించిన తమ కుటుంబసభ్యులు, తమ స్నేహితుల సమాధులను శుభ్రపరిచి పూలమాలలతో నివాళులర్పించారు. వారిని జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చర్చిల్లో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



మండపేటలో తమ పూర్వీకుల సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి నివాళులర్పిస్తున్న కుటుంబసభ్యులు

కాస్త ఆలోచించండి!

ఆత్రేయపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఉభయగోదావరి జిల్లాలకు వారధిగా ఉన్న కాటన్ బ్యారేజీ వద్ద సాయంసంధ్య సమయంలో పర్యాటకుల సందడి ఎక్కువగా ఉంటుంది. వేసవి సెలవులు కావడంతో అధికసంఖ్యలో విద్యార్థులు బ్యారేజీ వద్దకు వస్తున్నారు. ఇక్కడ వరకు బానే ఉంది కానీ కొందరు మాత్రం మోటార్‌సైకిళ్లు వేసుకుని అడ్డుకట్ట వద్ద రేస్‌లను నిర్వహిస్తున్నారు. ప్రమాదమని తెలిసినా పర్యాటకులు స్నానాలు ఆచరించడం మానడంలేదు. ప్రతి ఏడాది వేసవిలో పదుల సంఖ్యలో గోదావరిలో పడి మృత్యువాత పడుతున్నారు. సరదా కాస్తా విషాదాన్ని మిగిలిస్తుంది. వేసవి ఆరంభంలో పోలీసులు బొబ్బర్లంక సమీపంలోని బ్యారేజీ వద్ద స్నానాలు ఆచరించకుండా నిరోధించారు. కానీ సమీప ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయ్యలేదు. పోలీస్ పహరా కూడా లేకపోవడంతో వేలాదిమంది పర్యాటకులు స్నానాలకు వస్తున్నారు తప్ప ప్రమాదం కూడా పొంచి ఉందనే విషయాన్ని మరిచిపోతున్నారు.


కాటన్ బ్యారేజీ వద్ద గోదావరిలో స్నానాలు ఆచరిస్తున్న పర్యాటకులు

విహారయాత్రకు వెళ్లి...

సీలేరు నదిలో ఇద్దరు యువకుల గల్లంతు


సీలేరు నది ఒడ్డున పరిస్థితిని సమీక్షిస్తున్న చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్, ఏఎస్పీ పంకజ్‌కుమార్ మీనా


సుగ్రీవ శ్రీను (ఫైల్)


నాగుల దిలీప్ (ఫైల్)

చింతూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా సీలేరు నదిలో ఆదివారం సాయంత్రం ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. వివరాల ప్రకారం.. చింతూరుకు చెందిన ఆరుగురు యువకులు విహారయాత్రలో భాగంగా చింతూరు మండలం కల్లేరు సమీపంలోని సీలేరు నది ఒడ్డుకు వెళ్లారు. వారిలో సుగ్రీవ శ్రీను (25), నాగుల దిలీప్ (25) ప్రమాదవశాత్తు ఉధృతంగా ప్రవహిస్తున్న సీలేరు నదిలో గల్లంతయ్యారు. ఈ విషయాన్ని మిగిలిన నలుగురు పోలీసులకు తెలిపారు. విషయం తెలుసుకున్న చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్, ఏఎస్పీ పంకజ్‌కుమార్ మీనా, ఎస్‌ఐ రమేష్ తదితరులు ఘటనా ప్రదేశానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చీకటి పడడంతో గల్లంతైన వారి ఆచూకీ కోసం చేపట్టే ప్రయత్నాలకు ప్రతికూల పరిస్థితి ఏర్పడిందని, దీంతో సోమవారం ఉదయం కూడా గాలింపు చేపట్టనున్నట్టు ఎస్‌ఐ రమేష్ ఆంధ్రజ్యోతికి తెలిపారు.

ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా ప్రచురణ

అభ్యంతరాల స్వీకరణ

కాకినాడ రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఆర్జేడీ కాకినాడ పరిధిలోని ప్రభుత్వ యాజమాన్యాల్లోని ఎస్‌ఏల సాధారణ సీనియారిటీ జాబితాను టిస్ ఆధారంగా రూపొందించి వచ్చిన అభ్యంతరాల ప్రకారం జాబితాను తయారు చేశారు. ఆ జాబితాను www.rjdsekkd.org వెబ్‌సైట్‌లో సంబంధిత ఉమ్మడి తూర్పు గోదావరి, ఉమ్మడి పశ్చిమ గోదావరి, ఉమ్మడి కృష్ణా జిల్లా విద్యా శాఖల వెబ్‌సైట్‌లు, నోటీసు బోర్డుల్లో అందుబాటులో ఉన్నాయని ఆర్జేడీ జి.నాగమణి తెలిపారు. సీనియారిటీ జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే సోమవారం లోపు సంబంధిత ఉమ్మడి జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

దళితుల సాంఘిక బహిష్కరణ

కాకినాడ జిల్లా మల్లాంలో ఉద్రిక్త పరిస్థితులు


మల్లాం గ్రామంలో అధికారులకు ఫిర్యాదు చేస్తున్న దళితులు, దళిత సంఘాల ప్రతినిధులు

పిఠాపురం/పిఠాపురం రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మల్లాంలో దళితులు సాంఘిక బహిష్కరణకు గురయ్యారు. ఈ విషయంలో వెలుగులోకి రావడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో అధికారులు పర్యటించారు. ఇరువర్గాలతో శాంతికమిటీ ఏర్పాటు చేశారు. పరిస్థితి నియంత్రణలోనే ఉందని కలెక్టర్ ప్రకటించారు. పిఠాపురం మండలం మల్లాంలో కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో దళితులను సాంఘిక బహిష్కరణ చేయడం ఉద్రిక్తతలకు దారి తీసింది. గ్రామంలోని ఒక ఇంటిలో ఎలక్ట్రికల్ పనులు నిమిత్తం వెళ్లిన పల్లపు సురేష్‌బాబు కరెంట్ షాక్‌కు గురై మరణించాడు. దీనికి గాను ఇంటి యజమాని జల్లిబాబు రూ.10లక్షల పరిహారం చెల్లించాలని దళిత సంఘాలు డిమాండ్ చేయడంతో పాటు అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం పిఠాపురం సీఐ సమక్షంలో జరిగిన చర్చల్లో రూ.2.75లక్షలు పరిహారం ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఈ సంఘటన తర్వాత అగ్రవర్ణాలు జరుగుతున్న పరిణామాలపై చర్చించుకున్నారు. ఇటీవల జరిగిన సంఘటనలను ప్రస్తావిస్తూ దళితులను పనుల్లోకి రానివ్వకూడదని నిర్ణయించుకున్నారు. ఆదివారం ఉదయం గ్రామంలో చికెన్ షాపులు, హోటళ్లకు వెళ్లిన దళితులకు మాంసం, టిఫిన్లు విక్రయించలేదు. పొలాలు, ఇతర పనులను దళితులకు అప్పగించలేదు. దీంతో దళితులను సాం ఘిక బహిష్కరణ చేసిన విషయం వెలుగులోకి వచ్చింది.

అధికారుల పర్యటన

మల్లాంలో ఆదివారం కాకినాడ ఆర్డీవో మల్లిబాబు, వికాస ప్రాజెక్టు డైరెక్టర్ లచ్చారావు, పిఠాపురం సీఐ శ్రీనివాస్, రూరల్ ఎస్‌ఐ జానీబాషా పర్యటించారు. పరిస్థితిని సమీక్షించారు. తమను సాంఘిక బహిష్కరణకు గురి చేయడం, తర్వాత జరిగిన సంఘటనలు గురించి దళితులు వారికి వివరించారు. దళితులను సాంఘిక బహిష్కరణకు గురిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అంబేడ్కర్ యువజన సంఘం, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు కోరారు.

శాంతికమిటీ ఏర్పాటు

మల్లాంలో పరిస్థితులపై జిల్లా కలెక్టర్ సగిలి షాన్‌మోహన్ సమీక్షించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం పిఠాపురం తహశీల్దార్ కార్యాలయంలో కాకినాడ ఆర్డీవో మల్లిబాబు ఇరువర్గాల ప్రతినిధులతో శాంతికమిటీ ఏర్పాటు చేసి చర్చించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. దళితులు, అగ్రవర్ణాలు సామరస్యంగా మెలగాలని సూచించారు. సాంఘిక బహిష్కరణ వంటి అంశాలు జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చర్చల్లో సీఐ, తహశీల్దారు గోపాలకృష్ణ, పెద్దాపురం ఏఎస్‌డ్బ్యూవో వాణి పాల్గొన్నారు. కాగా మల్లాంలో పరిస్థితి పూర్తి నియంత్రణలో ఉందని కలెక్టర్ ప్రకటించారు. అక్కడ ఎలాంటి ఉద్రిక్తతలు లేకుండా అన్నిచర్యలు తీసుకున్నామని తెలిపారు.

తెల్లవారితే వివాహ నిశ్చితార్థం.. కానీ అంతలోనే విషాదం..

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య


వెంకటేష్ (ఫైల్‌ఫొటో)

పిఠాపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పెళ్లి కుదిరింది. ఆదివారం వివాహ నిశ్చితార్థం జరగాల్సి ఉంది. అందుకు గంటల ముందుగా ఆ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన వారి బంధువులు, కుటుంబసభ్యుల్లో విషాదం నింపింది. కాకినాడ జిల్లా పిఠాపురం వేణుగోపాలస్వామి గుడి వీధికి చెందిన వింజమూరి వెంకటేష్ అనే వెంకీ (30) పౌరోహిత్యం చేస్తున్నాడు. ఇతడికి ఇటీవలే పెళ్లి కుదిరింది. ఆదివారం నిశ్చితార్థం, బుధవారం వివాహం జరగాల్సి ఉంది. ఇంతలో ఏమి జరిగిందో తెలియదు కాని శనివారం అర్ధరాత్రి సమయంలో పట్టణంలోని గోర్స రైల్వే గేటు సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం మృతదేహాన్ని రైల్వే ట్రాక్‌పై స్థానికులు గుర్తించారు. ఈ సంఘటన తెలియడంతో కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నిశ్చితార్థానికి గంటల ముందు ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం ఏమి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలాఉండగా శనివారమే పెళ్లి పనుల నిమిత్తం రూ.2లక్షలు బ్యాంకు నుంచి వెంకీ డ్రా చేశాడు. అతడి సోదరుడు కాకినాడలోని బ్యాంకు ఉద్యోగి కాగా తల్లిదండ్రులు ఉన్నారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలపై సామర్లకోట రైల్వే పోలీసులతో పాటు పిఠాపురం పట్టణ పోలీసులు విచారణ జరుపుతున్నారు.

తిరుమల ఘాట్‌రోడ్డులో కారు దగ్ధం

రావులపాలెం భక్తులు సురక్షితం


దగ్ధమవుతున్న కారు

రావులపాలెం, ఏప్రిల్ 2(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంకు చెందిన కొవ్వూరి సతీష్‌రెడ్డి, తాడి ఉపేంద్రవెంకటరెడ్డి, వైసూర్యనారాయణ, వై.సుబ్బారావులు శనివారం రాత్రి తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి కారులో బయలుదేరారు. ఆదివారం ఉదయం కారు తిరుమల కొండ ఎక్కుతుండగా మోకాళ్ల పర్వతం వద్దకు వచ్చేసరికి ముందు భాగం నుంచి పొగలు వస్తుండటంతో భక్తులు కారు ఆపి బయటకు పరుగులు తీశారు. క్షణాల వ్యవధిలోనే కారులో నుంచి మంటలు చేలరేగి కారు అగ్నికి ఆహుతైంది. భక్తులందరూ సురక్షితంగా బయటపడగా అక్కడ వాహనదారులు ఇక్కడి బంధువులు ఊపిరిపీల్చుకున్నారు.

సత్యదేవునికి రూ.3.50 లక్షల విలువైన నూతన పట్టువస్త్రాల బహూకరణ


సత్యదేవుని వార్షిక కల్యాణానికి దాత అందించిన పట్టువస్త్రాలతో ఈవో, చైర్మన్

అన్నవరం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుని వార్షిక కల్యాణోత్సవాలు వచ్చే నెల 7నుంచి ప్రారంభంకానుండగా 8వ తేదీ రాత్రికి దివ్యకల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా స్వామి,అమ్మవార్లకు, సీతారాములు, వనదుర్గ, కనకదుర్గలకు విజయవాడకు చెందిన రావాడ చిరంజీవిరావు దంపతులు సుమారు రూ.3.50 లక్షలు విలువ చేసే పట్టువస్త్రాలను ఈవో సుబ్బారావు, చైర్మన్ రోహిత్‌లకు అందజేశారు. దాతను వారు అభినందించారు. జంగారెడ్డిగూడెనికి చెందిన వి.రాము కల్యాణోత్సవంలో వినియోగించేందుకు గోటితో ఒలిచిన తలంబ్రాలను అందజేశారు. స్వామి సన్నిధిలో వారాంతపు ఆర్జితసేవ అయిన రథోత్సవం ఆదివారం వేడుకగా జరిగింది.

కల్యాణోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

వచ్చే నెల 7నుంచి ప్రారంభమయ్యే స్వామివారి దివ్యకల్యాణోత్సవాలకు విస్తృత ప్రచారం కల్పించడంలో భాగంగా పోస్టర్‌ను ఆదివారం ఈవో సుబ్బారావు, చైర్మన్ రోహిత్, దేవస్థానం పండితులు,ఇతర అధికారులు ఆవిష్కరించారు.

పలు ఆర్జితసేవలు రద్దు

స్వామివారి వార్షిక కల్యాణోత్సవాల సందర్భంగా దేవస్థానంలో పలు ఆర్జితసేవలను తాత్కాలికంగా రద్దుచేయనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ప్రధానంగా నిత్యకల్యాణాలు, ఆయుష్యహోమం, చండీహో మం, ప్రత్యంగిర హోమం, సహస్ర దీపాలంకరణ, పంచహారతుల సేవలను నిలుపుదల చేస్తున్నామన్నారు.

భీమేశ్వరస్వామికి 108 బంగారు పుష్పాలు సమర్పణ


బంగారు పుష్పాలను ఆలయ ఈవోకు అందచేస్తున్న గంగిరెడ్డి


బంగారు పుష్పాలు

ద్రాక్షారామ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామ భీమేశ్వరస్వామి వారికి రాయవరం మండలం చెల్లూరుకు చెందిన సత్తిగం గిరెడ్డి దంపతులు 21 గ్రాములతో చేసిన 108 బం గారు పుష్పాలను సమర్పించారు. ఆదివారం చెల్లూరు రాజరాజేశ్వరి మోడరన్ రా అండ్ బాయిల్డ్ రైసు మిల్లు అధినేత సత్తిగం గిరెడ్డి, భాగ్యలక్ష్మీ దంపతులు 108 బంగారు పుష్పాలను ఆలయ సహాయ కమిషనర్ అల్లువెంకట దుర్గాభవానీకి అందచేశారు.

పొగాకు కొనట్లేదని బేళ్లకు నిప్పు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రైతుల నుంచి పొగాకును ఎంఎల్ కంపెనీ వ్యక్తులు కొనట్లేదనే కారణంగా ఆదివారం రాజవొమ్మంగి మండలం బరదనాంపల్లి రైతులు ఆందోళన చేశారు. ఓ రైతు తన పొగాకు బేళ్లకు నిప్పు పెట్టి అసంతృప్తి వ్యక్తం చేశాడు. గిట్టుబాటు ధర కోసం డిమాండ్ చేయట్లేదు, ఒక రూపాయి అయిన ఇచ్చి కొనండి అంటూ రైతులు విజ్ఞప్తి చేసినా సిబ్బంది స్పందించలేదు. రైతులు తీవ్రస్థాయిలో ఆందోళన చేసేందుకు సిద్ధంకావడంతో చేసేదేది లేక ఉన్న పొగాకు బేళ్లను సిబ్బంది కొని తీసుకువెళ్లారు.

కొట్లాట సంఘటనపై కేసులు

కొవ్వూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు కొట్లాట సంఘటనపై కేసులు నమోదు చేసినట్టు కొవ్వూరు రూరల్ ఎస్‌ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం పంగిడి గ్రామానికి చెందిన కాసాని సున్నీ బైక్ స్పీడుగా నడుపుతూ కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. గతంలో హెచ్చరించిన తీరు మార్చుకోలేదు. ఈనెల 19న రాత్రి సున్నీ మళ్లీ బైక్ స్పీడుగా నడుపుతూ వెళ్తుండగా ఆకుల ప్రసన్న సీతేష్‌కుమార్ అడ్డుకుని ప్రశ్నించాడు. దీంతో సున్నీ ఇంటికి వెళ్లి తండ్రి కొండలరావుతో వచ్చి సతీష్‌కుమార్‌తో ఘర్షణ పడ్డారు. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రిలో చేరారు. ఆసుపత్రి సమాచారం మేరకు ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు.

ఏపీ ఎన్జీవో ఉమ్మడి జిల్లా అసోసియేషన్

కో-ఆప్షన్ కార్యవర్గ ప్రమాణస్వీకారం

కాకినాడ సిటీ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కో-ఆప్షన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం ఘనంగా జరిగింది. కాకినాడ ఎన్జీవో హోంలో జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహనరావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కో-ఆప్షన్ సభ్యులుగా నియమితులైన జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్.విజయ భారతి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వై.రామకృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి టి.చార్లెస్‌పాల్, ట్రెజరీ ఉద్యోగి వి.శశికుమార్ ప్రమాణం చేశారు. పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీవీ రమణ, రాష్ట్ర సమాచార కార్యదర్శి జానకి హాజరు కాగా ముఖ్య అతిథిగా ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్ విచ్చేశారు. పలు అంశాలను చర్చించి తీర్మానాలు చేశారు. పీఆర్సీ వేసి ఐఆర్ వెంటనే చెల్లించాలని, హెల్త్ కార్డులు, పెండింగ్‌లో ఉన్న బకాయిలు, ఎరన్డ్‌లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లింపు తదితర డిమాండ్లను నెరవేర్చకపోతే రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు ఆందోళన చేపట్టేందుకు అన్ని యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, సహాధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు, సరెళ్ల చంద్రరావు, పాండురంగారావు, కోశాధికారి వై.పద్మమీనాక్షి తదితరులు పాల్గొన్నారు.



కో-ఆప్షన్ సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న జిల్లా నేతలు

కోటసత్తెమ్మకు బంగారం, వెండి బహూకరణ



ప్రత్యేక అలంకరణలో కోటసత్తెమ్మ

నిడదవోలు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసిన కోట సత్తెమ్మ అమ్మవారికి ఆదివారం పలువురు భక్తులు బంగారం, వెండి, నగదు విరాళాలు అందించినట్టు దేవస్థానం సహాయ కమి షనర్, ఈవో వి.హరి సూర్యప్రకాష్ తెలిపారు. కె.పెంటపాడుకు చెందిన బీర్లవెంకట సత్యనారాయణ కుటుంబ సభ్యులు అమ్మవారికి 14 గ్రాముల 770 మిల్లి గ్రాముల బంగారం, రాజమండ్రికి చెందిన వానపల్లి మురళీకృష్ణ కుటుంబ సభ్యులు 400 గ్రాముల వెండి అష్టలక్ష్మి చెంబు, నిడదవోలుకు చెందిన చవ్వాకుల నాగ మల్లికార్జునరావు, సాయి కుమారి దంపతులు అమ్మవారి ఆలయంలో అన్నద నానికి రూ.25 వేల విరాళం అందించినట్టు పేర్కొన్నారు. దేవస్థానం ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అండ్ చైర్మన్ దేవులపల్లి రవి శంకర్ పాల్గొన్నారు. అమ్మవారిని ఆదివారం భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు. రూ.1,70,094 ఆదాయం లభించింది.


అమ్మవారికి బంగారం అందిస్తున్న వెంకటసత్యనారాయణ కుటుంబం

తమ్ముడికి ఫోన్ చేసి.. గోదావరిలో దూకేసి

ఓఎన్జీసీ డ్రైవర్ ఆత్మహత్య


మదన్ కిషోర్ (ఫైల్‌ఫొటో)

రాజమహేంద్రవరం సిటీ ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆర్టీసీ కాలనీకి చెందిన ఓఎన్జీసీ తాత్కాలిక డ్రైవర్ సుంకర మదన్‌కిషోర్ (45) కొవ్వూరు గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ప్రకాష్‌నగర్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... మదన్ కిషోర్ రాజమహేంద్రవరం ఓఎన్జీసీలో కాంట్రాక్టు పద్ధతిలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శనివారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వచ్చిన కిషోర్ కొవ్వూరు గోదావరికి చేరుకుని అక్కడ నుంచి తన తమ్ముడికి ఫోన్ చేసి తాను గోదావరికి వచ్చానని ఒకసారి అమ్మతో మాట్లాడాలని చెప్పాడు. నువ్వు వెంటనే ఇంటి వచ్చేయ్ అప్పుడు అమ్మతో మాట్లాడుదువుగాని అని తమ్ముడు సమాధానం చెప్పడంతో కిశోర్ ఫోన్ కట్ చేశాడు. అటుపై గోదావరి రేవులో వెతికిన కిషోర్ కుటుంబసభ్యులు రాజమహేంద్రవరం ప్రకాష్‌నగర్ పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేశారు. ఆదివారం కొవ్వూరు గోదావరి రేవులో తేలిన మృతదేహం మదన్ కిషోర్‌గా గుర్తించి ఆత్మహత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ దుర్గాశ్రీనివాస్

అంతర్వేది, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది దేవస్థానం ఐవీసీ చర్చి ఎదురుగా ప్రధాన రహదారిపై కారు ఢీకొని బోనం బాపిరాజు (49) మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు. ఎస్‌ఐ కె.దుర్గాశ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు.. పాశర్లపూడి గ్రామానికి చెందిన బాపిరాజు ఎక్సెల్ బైక్‌పై నిమ్మకాయల వ్యాపారి. ఆదివారం అంతర్వేది దేవస్థానం నుంచి ఇంటికి వెళ్తుండగా రావులపాలెం నుంచి అంతర్వేది గుడికి వెళ్తున్న హోండా ఎమెన్ కారు బలంగా ఢీకొంది. వెంటనే ఎయిర్ బ్యాగులు ఓపెన్ అయి రహదారి కనిపించకపోవడంతో ఎగిరి బోనెట్‌పై పడిన బాపిరాజును 10 మీటర్ల దూరం ఈడ్చుకుని వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ దుర్గాశ్రీనివాస్ తెలిపారు. బాపిరాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పరువుపోతుందని.. ప్రాణం తీశాడు!

మహిళను హత్య చేసిన వ్యక్తి అరెస్టు

అనుమానాస్పద మృతి కేసును ఛేదించిన బొమ్మూరు పోలీసులు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం దివాన్‌చెరువు శ్రీరాంపురం ఫారెస్టులో నిర్మాణంలో ఉన్న సబ్‌స్టేషన్ వద్ద ఈనెల 15న పూర్తిగా పాడైపోయిన మహిళ మృతదేహాన్ని గుర్తించిన బొమ్మూరు పోలీసులు ఈ కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 15న దివాన్‌చెరువు వీఆర్వో రామ్‌జోగి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సబ్‌స్టేషన్ వద్ద పాడై పడిఉన్న మహిళ మృతదేహాన్ని పరిశీలించి ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించి అనుమానాస్పద మృతిగా బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టిన బొమ్మూరు సీఐ విశ్వనాథం ఆ మహిళ రాజమహేంద్రవరం నారాయణపురానికి చెందిన పలివెల మార్తమ్మ అలియాస్ పోలవరపు మార్త(31)గా గుర్తించారు. అంతకుముందు ఆమె ఈనెల 3 నుంచి కనిపించడంలేదని కుటుంబసభ్యులు స్థానిక వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో వివరాలు సేకరించిన బొమ్మూరు పోలీసులు ఆమె ఫోను కాల్ డేటా సేకరించి చివరిగా ఆమె స్థానిక అన్నపూర్ణంపేటకు చెందిన నిమ్మాదుల జ్యోతి సాయిశంకర్ అలియాస్ సాయితో మాట్లాడినట్టు గుర్తించి అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా తనకు ఆమెతో వివాహేతర సంబంధం ఉన్నట్టు పోలీసులకు తెలిపాడు. ఇటీవల తనను డబ్బుల కోసం మార్తమ్మ బెదిరించి డబ్బులు ఇవ్వకపోతే మన మధ్య ఉన్న సంబంధం నీ భార్యకు, కుటుంబానికి చెబుతానని బెదిరించడంతో పరువుపోతుందని భావించి ఎలాగైనా ఆమె అడ్డు తొలగించుకోవాలని ఈనెల 3న మార్తమ్మను శ్రీరాంపురం రోడ్డులోకి తీసుకెళ్లి కర్రతో కొట్టి చంపినట్టు సాయిశంకర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు పేర్కొన్నారు. కేసును ఛేదించిన పోలీసులను ఎస్పీ నరసింహకిషోర్ అభినందించారు.

పాఠశాల నుంచి అక్రమంగా నిత్యావసరాల తరలింపు

ఆటోతో సహా ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

రంపచోడవరం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రంపచోడవరంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల నుంచి అక్రమంగా తరలిస్తున్న 10 బస్తాల బియ్యం, 2 బస్తాల కందిపప్పు, బస్తా గోధుమ పిండి ఒక ఆటోతో సహా ఆదివారం పట్టుబట్టాయి. పాఠశాలలోని వార్డెన్ సూచనలతో వాటిని తరలించేందుకు ముగ్గురు ఆసాములు పాఠశాలకు వచ్చి వాటిని ఆటోలో ఎక్కించుకుని తరలించుకుపోతున్న తరుణంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకుడైన దూడ ప్రణీత్ వీడియోలతో సహాయ వైరల్ చేశారు. దీంతో నిత్యావసరాలు, ఆటోతో సహా ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రంపచోడవరం పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం స్పందించి తక్షణం వార్డెన్ క్రిష్ణాబాయిని సస్పెండ్ చేసినట్టు పేర్కొన్నారు.

అమలాపురం

అమలాపురం • ముమ్మిడివరం • పి.గన్నవరం • రాజోలు

చలివేంద్రం ఏర్పాటు

ముమ్మిడివరం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరంలో కార్పేషన్ సత్రం ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. స్థానిక వ్యాపారులు, పాఠశాలల విద్యార్థులు, జట్టు కార్మికులకు మజ్జిగ అందించారు. వేసవి ముగిసే వరకు మజ్జిగను పంపిణీ చేస్తామని కార్పేషన్ 'సత్రం వారు తెలిపారు.

నూకాలమ్మవారికి ఐటీడీఏ పీవో విరాళం

మలికిపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నూకాలమ్మవారి తీర్థ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ కట్టా సింహాచలం దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.1.05లక్షలు విరాళాన్ని నూకాలమ్మ చారిటబుల్ ట్రస్టుకు అందజేశారు.

ఘనంగా క్రీస్తు పునరుత్థాన దినం





అమలాపురం మన్నా జూబ్లీ చర్చిలో ఈస్టర్ విశిష్టతను వివరిస్తున్న రెవ ఎర్నెస్ట్ తాతపూడి, రెవ ఎస్తేరుజ్యోతి తాతపూడి, అంతర్వేది: ఎమ్మెల్యే దేవను సన్మానిస్తున్న క్రైస్తవులు

అమలాపురం టౌన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఏసు ప్రభువు చూపించిన సన్మార్గంలో యువత నడవాలని అమలాపురం సెయింట్ జాన్స్ లూథరన్ చర్చిలో ముఖ్య ప్రసంగీకులు రెవ కేకే పాల్ పేర్కొన్నారు. సంఘకాపరి ఆధ్వర్యంలో ఆదివారం ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేచిన పునరుద్దాణ రోజును పురస్కరించుకుని ఈదరపల్లిలోని బైబిల్ మిషన్ స్వస్థత శాల, నల్లవంతెన వద్ద మన్నా జూబ్లీ చర్చి, లూథరన్ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకుని తెల్లవారుజామునే తమ పూర్వీకులు మరణించిన సమాధుల వద్ద ప్రార్థనలు జరిపి కొవ్వొత్తులు వెలిగించారు. క్రీస్తు నేర్పిన ప్రేమ, సహనం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. క్రీస్తు నేర్పిన మార్గంలో జీవించడం ద్వారా ప్రతి ఒక్కరూ అమరత్వాన్ని పొందవచ్చునని మన్నా జూబ్లీచర్చిలో రెవ షారోన్‌రోజ్ కొమానపల్లి, రెవ ఎస్తేరుజ్యోతి తాతపూడి, రెవ ఎర్నెస్ట్ తాతపూడిలు పేర్కొన్నారు. సుమారు 4వేల మంది విశ్వాసులతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ షడ్రక్, పాస్టర్ సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు. బైబిల్ మిషన్ ఆధ్వర్యంలో క్రైస్తవ విశ్వాసులు తెల్లవారుజామున రెవ జె.ఎఫ్రాయీము, విక్టోరియా రాణిల ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల మీదుగా శ్మశాన వాటిక వరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.

అంతర్వేది, (ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి లూథరన్ చర్చిలో ఈస్టర్ వేడుకలు నిర్వహించారు. ఈవేడుకల్లో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఏసు చూపిన సన్మార్గంలో మనమంతా నడవాలని, మనకోసమే ఆయన తన జీవితాన్ని త్యజించారన్నారు. లూథరన్ చర్చిను ఆనుకుని రూ.1.30లక్షల ఎంపీ నిధులతో రోడ్డు మంజూరు చేశామని, వచ్చే ఆదివారం భూమి పూజ చేస్తామని తెలిపారు. అనంతరం సంఘ పెద్దలు, మహిళలు ఎమ్మెల్యే దేవను ఘనంగా సన్మానించారు.కూటమి నాయకులు పాల్గొన్నారు.

అల్లవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో క్రైస్తవులు ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. సమాధుల వద్ద, చర్చిల వద్ద ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. పాస్టర్ నవీన్‌కుమార్, డి.మోజెస్, ఎస్‌జే రాజు, ఆనందబాబు, అడ్డాల దావీదురాజు, కేఎస్ ప్రకాష్, రాజ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ఈస్టర్ పండుగను నిర్వహించారు.

మామిడికుదురు, (ఆంధ్రజ్యోతి): ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, సందేశాలు జరిగాయి. పలువురు భక్తులు తమ పూర్వీకుల సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు నిర్వహించారు. ప్రత్యేక అన్నసమారాధనలు జరిగాయి.

యానాం, (ఆంధ్రజ్యోతి): యానాంలో పలు చర్చిల వద్ద క్రైస్తవులు ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునుంచే పూర్వీకుల సమాధల వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. స్థానిక రోమన్ కేథలిక్ చర్చిలో ఫాదర్ మారియాదాసు ఈస్టర్ సందేశానిచ్చారు. అంబేడ్కర్‌నగర్ బాపిస్టు చర్చిలో పాస్టర్ ఎల్.ప్రవీణ్‌కుమార్ ఈస్టర్ ప్రాముఖ్యతను వివరించారు. యానాం నియోజకవర్గంలోని పలు చర్చిల్లో ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

అంబాజీపేట, (ఆంధ్రజ్యోతి): మండలంలోని క్రైస్తవ మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవులు ఈస్టర్‌ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట మండల ఐక్య పాస్టర్స్ అధ్యక్షుడు రెవ.సీహెచ్ కరుణకర్ సందేశాన్ని అందించారు. జల్లి జార్జ్ పాపఫ్, జల్లి విక్టర్‌కుమార్, డాక్టర్ చికిలే ధనరాజ్, కుసుమ రత్నం, యు.ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

మహాసంఘ్ కార్యవర్గ సమావేశం



అంతర్వేదిలో విశ్వహిందూ మహాసంఘ్ మొదటి కార్యవర్గం సమావేశం

అంతర్వేది, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం ఎదురుగా ఉన్న కల్యాణం షెడ్డులో విశ్వహిందూ మహాసంఘ తొలి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా విశ్వహిందూ మహాసంఘ్ 44దేశాల్లో విస్తరించి భారతదేశం మొత్తం విస్తరింపచేసి హిందూ దేవాలయాల అభివృద్ధికి హిందూవులంతా కలిసి ఉండాలని ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశాల మేరకు ప్రతీ రాష్ట్రంలోను విశ్వహిందూ మహాసంఘ సమావేశాన్ని ఏర్పాటుచేసి బలపరుస్తున్నామని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి పోలిశెట్టి గంగాశ్రీగిరిబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి బ్రహ్మజీ, సుబ్బారామశాస్త్రి, చాందిని, సురేష్‌శాస్త్రి ముఖ్య అతిథులుగా సమావేశం నిర్వహించారు. మొదటి కార్యవర్గ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జిగా పోలిశెట్టి గంగాశ్రీగిరిబాబును నియమిస్తూ 14 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్టు తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో హిందువుల మీద జరిగే దాడులు ఖండిస్తూ అక్కడ రాష్ట్రపతి పాలన పెట్టాలని నినాదాలు చేశారు.

భవిష్యత్తు దార్శనికుడు చంద్రబాబు






మలికిపురం: కేక్ కట్ చేస్తున్న ఎంపీ హరీష్, ఎమ్మెల్యే వరప్రసాద్, రెడ్డి అనంతకుమారి, అమలాపురం: పేరూరులో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు, ముమ్మిడివరం: చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు, మామిడికుదురు: వస్త్రాలు అందిస్తున్న నామన రాంబాబు తదితరులు

- ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యేలు దేవ వరప్రసాద్, అయితాబత్తుల ఆనందరావు
- ఘనంగా సీఎం చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలు

మలికిపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భవిష్యత్తుకు దార్శినికుడని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. లక్కవరం ఎంజీ గార్డెన్స్‌లో జరిగిన చంద్రబాబు పుట్టినరోజు వేడుకల సభలో వారు మాట్లాడారు. ఐటీ ద్వారా తెలంగాణను అభివృద్ధి చేశారని, యువతకు ఉపాధి చూపారని, చంద్రబాబు ఆలోచనలు అపురూపమన్నారు. భవిష్యత్తు తరాల కోసం ముందడుగులు వేస్తున్నారని, ఆనాడు వాజ్‌పేయి, నేడు మోదీతో ఎంతో గుర్తింపు పొందిన నాయకుడన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటుచేసిన కేక్‌ను ఎంపీ, ఎమ్మెల్యే కలిసి కట్ చేశారు. సమావేశంలో పార్టీ సభ్యత్వ గుర్తింపు కార్డులను అందజేశారు. టీడీపీ ఐటీ విభాగంలో చురుగ్గా పనిచేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అడబాల యుగంధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెడ్డి అనంతకుమారి, మాజీ ఎమ్మెల్యే ఎంఏ వేమా, ఎంపీపీ ఎంవీ సత్యవాణి, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, చిటికెన రామ్మోహనరావు, చాగంటి స్వామి, ముప్పర్తి నాని, మంగెన భూదేవి, బీజేపీ అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, అడబాల రాంబాబు, గెడ్డం సింహ, తాడి సత్యనారాయణ, అడబాల సాయిబాబా, వర్ధినీడి బాబ్జి, గెడ్డం మహలక్ష్మిప్రసాద్, బందెల పద్మ, మోకా పార్వతి, బోనం సాయిరామ్, గుబ్బల ఫణి, రాపాక నవరత్నం, కాండ్రేగుల భవానీలావణ్య, కౌరు శ్రీను, అనుచూరి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. అనంతరం మలికిపురంలో ఏర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేశారు. ముదునూరి చినబాబు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

నిత్య కృషీవలుడు చంద్రబాబు

అమలాపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజల భవిష్యత్తును ముందుగానే ఊహించి అందుకు అనుగుణంగా పాలన సాగించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిట్ట అని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. చంద్రబాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆదివారం అమలాపురం ఏరియా ఆసుపత్రిలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, టీడీపీ పట్టణశాఖ అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీల ఆధ్వర్యంలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. గడియార స్తంభం సెంటర్‌లో నిర్వహించిన అన్నసమారాధనను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో యువనాయకుడు మెట్ల సత్య, తెలుగు మహిళ జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికారి జయవెంకటలక్ష్మి, నాయకులు మల్లుల పోలయ్య, మట్టా మహలక్ష్మిప్రభాకర్, నల్లా స్వామి, గంధం శ్రీను, జంగా అబ్బాయివెంకన్న, మాకిరెడ్డి వీఎస్ఎస్ పూర్ణిమ, ఆవుపాటి గోపాల్, గెల్లామీనాకుమారి, దిన్నాబాబు, వలవల శివరావు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-2047 సాధనకై నిరంతరం శ్రమిస్తున్న నిత్య కృషీవలుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో పేరూరులో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ముఖ్య కూడళ్లలో చంద్రబాబు జన్మదిన వేడుకల కేక్‌లను ఎమ్మెల్యే ఆనందరావు కట్ చేశారు. ప్రధానంగా తెలుగు మహిళలతో కలిసి చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించగా కూటమి శ్రేణులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పొలమూరి ధర్మపాల్, మంథా పణికుమార్, దేవరపల్లి వీరేష్‌కుమార్, పెద్దిరెడ్డి రాము, తిక్కా సరస్వతి, అధికారి బాబ్జి, మాజీ సర్పంచ్ చొల్లంగి సత్యసాయిబాబా తదితరులు పాల్గొన్నారు. అనంతరం చంద్రమౌళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈదరపల్లిలోని హరిమనోవికాస కేంద్రంలో చిన్నారులకు పాలు, పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, దొంగ శ్రీను, పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికారి జయవెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం, (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో సమర్థవంతమైన పాలనకు చిరునామా చంద్రబాబునాయుడు అని మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద పేర్కొన్నారు. ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం సీఎం చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపారు. ఈసందర్భంగా భారీ కేక్‌ను కట్‌చేసి నాయకులు, కార్యకర్తలకు పంచారు. నిరంతరం అభివృద్ధికి పాటుపడే వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుత్తుల సాయి, చెల్లి అశోక్, తాడి నరసింహారావు, పొద్దోకు నారాయణరావు, దొమ్మేటి రమణకుమార్, గొల్లపల్లి ధర్మారావు, దాట్ల బాబు, చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి, యాళ్ల ఉదయ్, మట్ట సత్తిబాబు, కురసాల శివ, కడలి నాగు, దంగేటి శ్రీనివాస్, విళ్ల వీరాస్వామినాయుడు, కుంచే శ్రీను, కుంచనపల్లి నారాయణ, గోదశి గణేష్, మెండి కమల, వాసంశెట్టి అమ్మాజీ, పెదపూడి రుక్మిణి, కటికదల నాని, పొత్తూరి మల్లికార్జునవర్మ, నిమ్మకాయల విస్సు తదితరులు పాల్గొన్నారు.

రాజోలు, (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా రాజోలు వివేకానంద మనోవికాస కేంద్రంలో దివ్యాంగులకు రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ భోజనాలు ఏర్పాటు చేశారు. ఆయనకు కేంద్రం నిర్వాహకురాలు మటపర్తి లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

ఐ.పోలవరం, (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుతూ మురమళ్ళ వీరేశ్వరస్వామికి ఆదివారం టీడీపీ నాయకులు పూజలు చేయించారు. చంద్రబాబు 75వ పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరేశ్వరస్వామికి పంచామృతాభిషేకం, కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో జంపన బాబు, ఏలూరి మూర్తి, గంజా సుధాకర్, రాయపురెడ్డి మాణిక్యం, పలివెల త్రినాధ్, గంజా శ్రీను, పితాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాట్రేనికోన, (ఆంధ్రజ్యోతి): చెయ్యేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు ఆధ్వర్యంలో పుట్టిన రోజు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మాజీ జడ్పీటీసీ ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, సర్పంచ్ చెల్లి సురేష్, రంబాల రమేష్, ఇసుకపట్ల రాంబాబు, జనిపెల్ల సోమన్న, నంద్యాల వెంకటే శ్వరరావు, మట్ట సూరిబాబు, జనిపల్లి సొమన్న, వాసంశెట్టి రామమేశ్వరరావు, శ్రీనురాజు పాల్గొన్నారు.

పి.గన్నవరం, (ఆంధ్రజ్యోతి): స్థానిక పార్టీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు కేక్ కటిచేశారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంచారు. నరేంద్రపురం గురుకుల పాఠశాలలో స్థానిక నాయకులు తమ్మ ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ చెల్లిబోయిన గంగాదేవి, మట్టపర్తి రామకృష్ణ, సంసాని పెద్ది రాజు, కె.సత్యనారాయణరాజు, నక్కా సత్యనారాయణ, ఆరుమిల్లి లాల్‌బాబు, శేరు శ్రీనుబాబు, కుంపట్ల నాయుడు, గుత్తుల రామకృష్ణ, గనిశెట్టి ఈశ్వర్, గుడాల సంపదరావు, లంకే చిరంజీవి పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం, (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామగ్రామాన పార్టీ శ్రేణులు కేక్‌లు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. గొల్లవిల్లిలో టీడీపీ మండలాధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో దేశంశెట్టి నాగరత్నకుమారి, నిమ్మకాయల పద్మావతి, చీకట్ల ఏసు, మద్దింశెట్టి సీతారామస్వామి, అడబాల సత్యనారాయణ, కంకటాల రామం, ఆకుల వెంకటరమణ, కాగిత సత్యనారాయణ, చిక్కం పెదబాబు, నల్లా సత్యనారాయణ, రవణం మధు, పెమ్మిరెడ్డి సత్తిబాబు, పెయ్యల దుర్గారావు, చిక్కం కాసు, మధుర ప్రతాప్, నాగారపు అర్జునరావు, కడలి శ్రీనివాసరావు పాల్గొన్నారు. గోపవరంలో అమలాపురం మాజీ ఎంపీ ఏజేవీబీ మహేశ్వరరావు, విలసవిల్లిలో ఎంపీటీసీ సలాది సురేఖారాణి, మాజీ సర్పంచ్ గుంటు పణిప్రసాద్, నందుల సత్తిరాజు, కాశిన సత్యనారాయణ, నాగిరెడ్డి సత్తిబాబు, బండారు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట, (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట సెంటర్లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం సెంటర్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. పేదలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాసరి వీరవెంకట సత్యనారాయణ, గణపతి వీరరాఘవులు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, కొర్లపాటి గోపి, షైపాల తాతాజీ, దంతులూరి శ్రీనురాజు, నాగాబత్తుల వెంకటసుబ్బారావు, గుడాల ఫణి, చిన్నం బాలవిజయరావు, పెదపూడి శ్రీను, మందా రాజేష్ పాల్గొన్నారు.

అల్లవరం, (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా కొమరగిరిపట్నం న్యాపతి సుబ్బారావుపంతులు జడ్పీ హైస్కూలులో టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కేక్ కట్‌చేసి ప్రారంభించారు. అమలాపురం కిమ్స్ ఆసుపత్రి వైద్యులు 315మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 20మంది టీడీపీ కార్యకర్తలు రక్తదానం చేశారు. కిమ్స్ వైద్యులు జె.హిత, ఎస్.సాయిశ్రీకాంత్, సుస్మిత, మనోహర్, సాయిరిషిత్, తిరుచందన, నవ్యశ్రీ, బి.శ్రీదేవి తదితరులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు రాకాపు విజయలక్ష్మి, నడింపల్లి సుబ్బరాజు, వడ్డి సుభాషిణి, గుర్రం శ్రీనివాస్, గునిశెట్టి చినబాబు, నల్లా రాము, పరసా కిరణ్, పిండి గణపయ్య, కడలి విజయ్, ఎంపీటీసీ ఎం.శ్రీనివాస్, కడలి శ్రీను, శారద, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సేవలందించారు. కిమ్స్ వైద్యులను సన్మానం చేశారు.

మామిడికుదురు, (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబునాయుడు పుట్టినరోజువేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. పాశర్లపూడిలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి అందరికీ పంచారు. ఈసందర్భంగా జడ్పీ చైర్మన్ నామన రాంబాబు, మండలశాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్‌లు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోనం బాబు, సూదా బాబ్జి, చుట్టుగుళ్ల కిశోర్, దొంగ సత్తిబాబు, గంధం భాస్కర్, కడలి నూకరాజు, కోలా సత్తిబాబు, మల్లాడి విష్ణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అయినవిల్లి, (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం టీడీపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విలస న్యూలైఫ్ సెంటర్‌లోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్, మద్దాల సుబ్బారావు, హెచ్‌ఆర్డీ సభ్యులు నేదునూరి వీర్రాజు, అక్కిశెట్టి దుర్గారావు, వేటుకూరి రమేష్ రాజు, వస్కా శ్యామ్, కుడుపూడి బుజ్జి, పెండ్ర రమేష్, బిక్కిన బాబి, వారా లక్ష్మీనరసింహారామ్, విళ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులపై దౌర్జన్యాలు విడనాడాలి

అమలాపురం రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మికులపై దౌర్జన్యాలను విడనాడాలని ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమలాపురం ఆర్టీసీ డిపో గ్యారేజీ ఎదుట ఆదివారం నిరసన ధర్నా నిర్వహించారు. కొత్తగా ప్రవేశపెట్టిన అమలాపురం-విజయవాడ బస్సు షెడ్యూల్ అభ్యంతరాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయమైన రూట్ సర్వే నిర్వహించి రన్నింగ్ సమయాలను కేటాయించాలని డిపో శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ ఔలియా, పి.మణిరాజులు కోరారు. బుకింగ్ చార్ట్ వద్ద టీఐ నాగరాజు దౌర్జన్యాలను అరికట్టాలని ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణమూర్తికి అందజేశారు.

జాగ్రత్తలతో ప్రమాదాల నివారణ

అమలాపురంటౌన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మెళకువలతో అగ్నిప్రమాదాలను అధిగమించే విధానాలపై విద్యార్థులకు అమలాపురం అగ్నిమాపక అధికారి కేవీ మురళీకొండబాబు ఆధ్వర్యంలో సిబ్బంది అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సభ ఆదివారం స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద నిర్వహించారు. ప్రజలతో పాటు విద్యార్థులకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఫైర్ ఎక్విప్‌మెంట్, రెస్క్యూ ఎక్విప్‌మెంట్ అంశాలపై వారికి ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు.

అగ్నిమాపక పరికరాలపై అవగాహన

ముమ్మిడివరం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): అగ్నిమాపక పరికరాలపై ప్రజలు అవగాహన కల్పించుకుని అవసరమైనప్పుడు వాటి సేవలను వినియోగించుకోవాలని ముమ్మిడివరం అగ్నిమాపక కేంద్ర ఇన్‌చార్జి అధికారి కేవీ మురళీకొండబాబు పేర్కొన్నారు. ఆదివారం ముమ్మిడివరం అగ్నిమాపక కేంద్రంలోని అగ్నిమాపక పరికరాలు, వాటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పీఎస్ఎన్ రాజు, వి.శ్రీనివాస్, కేఎఎస్ఎన్ నారాయణ పాల్గొన్నారు.

రోడ్డు పనులు చేపట్టాలని నిరసన

మలికిపురం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): చింతలపల్లి కళింగల వద్ద నుంచి లక్కవరం సెంటర్ వరకు మూడు కిలోమీటర్ల ఆర్అండ్‌బీ రోడ్డు పనులు చాలారోజులైనా పనులు ప్రారంభించకపోవడం పట్ల కాంగ్రెస్ నాయకులు రుద్రరాజు గోపాలకృష్ణంరాజు నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుకు ఒక వైపున నాలుగు అడుగుల వెడల్పు, నాలుగు అడుగుల లోతు తవ్వి వదిలేయడం వల్ల రాత్రి సమయాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

ఖేల్ ఇండియా గేమ్స్‌కు గుడిమెళ్లంక విద్యార్థులు



మలికిపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఎస్‌సీహెచ్ బీఆర్ఎం హైస్కూలులో ఈనెల16న జరిగిన 7వ ఖేల్‌ఇండియా యూత్ గేమ్స్ మల్లకంబ్ రాష్ట్ర స్థాయి పోటీలకు గుడిమెళ్లంక హైస్కూల్‌కు చెందిన కె.సతీష్ పదో తరగతి, కె.తనూజ 9వ తరగతి, కె.దేవి 7వ తరగతి ఉన్నారు. వారు మే 2 నుంచి బీహార్‌లో జరిగే 7వ ఖేల్‌ఇండియా యూత్ గేమ్స్‌కు అర్హత సాధించినట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు బి.రాధాకృష్ణ, హెచ్‌ఎం పి.సత్యవెంకటసుబ్బారావు తెలిపారు.

హర్షకు జేఈఈ మెయిన్స్‌లో 47వ ర్యాంకు



రాజోలు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో డాక్టర్ కాట్రేనిపాడుకు చెందిన పైడిపర్తి వీరవెంకటసత్యనారాయణమూర్తి ద్వితీయ కుమారుడు శివసాయిహర్ష జేఈఈ మెయిన్స్‌లో ఆలిండియాలో 47వ ర్యాంకు సాధించాడు. హర్ష తండ్రి మెరకపాలెంలో మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. బొంబాయి ఐఐటీలో కంప్యూటర్ సైన్స్‌లో సీటు సాధించడమే తన లక్ష్యమన్నారు. హర్షను పలువురు అభినందించారు.

మొగలికుదురులో లక్ష రుద్రాక్ష పూజ



మామిడికుదురు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మొగలికుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో లక్ష రుద్రాక్ష పూజా కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. చైత్ర బహుళ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పూజా కార్యక్రమంలో లక్ష రుద్రార్చాన, రుద్ర హోమం, అమ్మవారికి కుంకుమార్చన, స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు. పలువురు భక్త దంపతులు కర్తలుగా పాల్గొని పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

క్రైస్తవులపై దాడులు అరికట్టాలి

పి.గన్నవరం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని క్రైస్తవ సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. లంకలగన్నవరం గ్రామంలోని పలు చర్చిల నుంచి అధిక సంఖ్యలో క్రైస్తవులు పి.గన్నవరం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రవీణ్ పగడాలకు న్యాయం జరగాలని, క్రైస్తవుల ఐక్యత వర్థిల్లాలని నినాదాలు చేశారు. జల్లి జాషువా రైమాండ్, యన్నాబత్తుల ఆనంద్, మాగాబత్తుల సన్ని, గెడ్డం ఆనందరావు, పోతుమూడి పెద్ద, లంకలగన్నవరం ఫెలోషిప్ సభ్యులు పాల్గొన్నారు.

రైల్వేలైన్ నిర్మాణంపై దృష్టి సారించాలి

అమలాపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని కోనసీమ రైల్వే సాధనసమితి వ్యవస్థాపకుడు డాక్టర్ ఇఆర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్‌ను కలిసి వివరించారు.

కౌన్సిలర్ దంపతులకు సన్మానం

అమలాపురంటౌన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): అమలాపురం 2వవార్డు తామరచెరువుగట్టుపై ఉన్న బైబిల్ మిషన్ చర్చి అభివృద్ధికి 2005 నుంచి ఎంతగానో కృషి చేస్తున్న వార్డు కౌన్సిలర్ ఆశెట్టి నాగదుర్గ-ఆదిబాబు దంపతులను పాస్టర్ దొమ్మేటి జెస్సీ ఆధ్వర్యంలో క్రైస్తవ విశ్వాసులు సత్కరించారు.

విద్యతోనే సమాజాభివృద్ధి : డీఈవో



డీఈవో సలీంబాషాను సత్కరిస్తున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు

అమలాపురం రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా పేర్కొన్నారు. కామనగరువు పితానివారిపాలెం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ సభకు ఎస్ఎంసీ చైర్మన్ నక్కా సుజాత అధ్యక్షత వహించారు. హెచ్ఎం సత్యప్రియ, ఉపాధ్యాయురాలు రోజారాణి ఆధ్వర్యంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈఏడాది ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్నాతకోత్సవం నిర్వహించి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను ఆద్యంతం తిలకించి డీఈవో వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి, ఎస్టీయూ జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతంశెట్టి దొరబాబు, సరిదే సత్యపల్లంరాజు, మాకే బాలార్జున సత్యనారాయణ, ఎంఈవో సరెళ్ల దుర్గాదేవి తదితరులు పాల్గొని డీఈవోతో పాటు నిర్వాహకులను ఘనంగా సత్కరించారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

అల్లవరం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): అల్లవరం జడ్పీ హైస్కూలులో ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణచేసిన ఆచంట వెంకటేశ్వరరావు దంపతులను బసవా మంగాయమ్మ కల్యాణ మండపంలో కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ బసవా వరహాలు, హెచ్ఎం ఎన్.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదివీర్లమ్మ జాతర

అంతర్వేది, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): గొంది ఆదివీర్లమ్మ జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆదివారం నరసింహస్వామి మాలధారణ భక్తులు ఆదివీర్లమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతర్వేది పీఠం స్వాములంతా కలిసి అమ్మవారికి కుంకుమ పూజలు చేసి జాతరలో పాల్గొన్నారు. గ్రామ ఆడపడుచులంతా అమ్మవారికి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

అమరావతి అభివృద్ధి దార్శనికుడు చంద్రబాబు




పి.గన్నవరం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్ర బాబునాయుడు పుట్టిన రోజు సందర్భంగా నాగుల్లంక గ్రామానికి చెందిన ఆరో తరగతి విద్యార్థి తొత్తరమూడి తనోజ్‌కుమార్ రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి ప్రదాత అర్థంవచ్చే విధంగా సీఎం బొమ్మను గీసాడు. కుమార్‌ను పలువురు అభినందించారు.

అదుపుతప్పిన బొలెరో వాహనం

కాట్రేనికోన, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): కాట్రేనికోనలో ఆదివారం బొలెరో వాహనం అదుపుతప్పి కాల్వలోకి దూసుకుపోయింది. కాట్రేనికోన వైపు నుంచి కుండలేశ్వరం వైపు సీడ్ లోడ్‌తో వెళ్తున్న వాహనానికి సైకిలిస్టు అడ్డురావటంతో అదుపుతప్పి చెంతనే వున్న మురుగుకాల్వలోని దూసుకువెళ్లింది. ఈప్రమాదంలో డ్రైవర్ గాయాలపాలయ్యాడు.

శివకోడులో చోరీ

రాజోలు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): శివకోడు హైస్కూలు సమీపంలో నివాసం ఉంటున్న మోరం సతీష్ ఇంటిలో చోరీ జరిగింది. ఈనెల13న సతీష్ హైదరాబాద్ వెళ్లి ఆదివారం తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు బద్దులకొట్టి బీరువాలో వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. తలుపులు బద్దలుకొట్టి గుర్తుతెలియని వ్యక్తులు రూ.30వేలు విలువైన ఏడు గ్రాముల బంగారం చైను, తొమ్మిది తులాల వెండి వస్తువులు, పట్టుచీరలు చోరీ చేశారని సతీష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని అదనపు ఎస్ఐ అంజనేయులు తెలిపారు.

పెమ్మాడి సుబ్బరాజుకు ఘననివాళి

పి.గన్నవరం, ఏప్రిల్20(ఆంధ్రజ్యోతి): మత్స్యకార రాష్ట్ర నాయకుడు పెమ్మాడి సుబ్బరాజు వర్ధంతి సందర్భంగా పి.గన్నవరం అగ్నికులక్షత్రియ సంఘం అధ్యక్షుడు శేరు శ్రీనుబాబు ఆధ్వర్యంలో అక్విడెక్టు వద్ద సుబ్బరాజు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ అవనిగడ్డ సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు కొపనాతి సీతారామస్వామి, అర్థాని ఏడుకొండలు, మల్లాడి గోపి, శేరు తిరుపతిరావు, కొల్లు రాంబాబు, లంకే సుబ్రహ్మణ్యం, లంకే చిరంజీవి, కామాడి రామకృష్ణ, కామాడి కన్నయ్య పాల్గొన్నారు.

వెల్ఫేర్ ఉద్యోగులకు పదోన్నతుల కల్పించాలి

అంతర్వేది/మలికిపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాజోలు నియోజకవర్గ పరిధిలో సచివాలయంలో పనిచేస్తున్న వెల్ఫేర్ ఉద్యోగులందరూ రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందించారు. సఖినేటిపల్లి మండలం నుంచి వెల్ఫేర్ ఉద్యోగస్తులందరూ జీతభత్యాలు, పదోన్నతి చానల్ ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే దేవను కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సాంఘిక సంక్షేమశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు ముప్పర్తి నాని, బత్తుల మోహన్, యెరుబండి దుర్గారావు, శ్రీకిరణ్, ఓలేటి శ్రీనివాస్, గుబ్బల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

మామిడికుదురు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఈదరాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 30ఏళ్ల క్రితం 1995లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకుని స్కూలు ఆవరణలో సందడి చేశారు. ఆనాటి మధుర స్మృతులను గుర్తుచేసుకుని ఆనందోత్సాహాలతో గడిపారు. ఆనాటి గురువులు రాయుడు గంగాధరం, కంచి సత్యనారాయణ, అరవ విస్సు, యాళ్ల చంటిలను సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలుచేశారు.

భీమరాజుకు సోదర వియోగం

ఉప్పలగుప్తం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఎస్.యానానికి చెందిన రాష్ట్ర అగ్నికులక్షత్రియ సంక్షేమ సంఘం డైరెక్టర్ లంకే భీమరాజు సోదరుడు పోతురాజు అనారోగ్యంతో మృతి చెందారు. భీమరాజును పలువురు పరామర్శించి సానుభూతి తెలిపారు. ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మండపేట

రైల్వేలైన్ నిర్మాణంపై దృష్టిసారించాలి

అమలాపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని కోనసీమ రైల్వే సాధనసమితి వ్యవస్థాపకుడు డాక్టర్ ఇఆర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్‌ను కలిసి వివరించారు.

నూకాలమ్మకు ఐటీడీఏ పీవో విరాళం

మలికిపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నూకాలమ్మవారి తీర్థ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ కట్టా సింహాచలం దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.1.05 లక్షలు విరాళాన్ని నూకాలమ్మ చారిటబుల్ ట్రస్టుకు అందజేశారు.



ర్యాలి గణపతి ఆలయంలో రెడ్ యాపిల్స్‌తో అలంకరించిన దృశ్యం

రెడ్ యాపిల్స్‌తో గణపతికి అలంకరణ

ఆత్రేయపురం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ర్యాలి గ్రామంలో ఉన్న కాశీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత విశ్వేశ్వరపుత్ర శక్తి గణపతి ఆలయంలో ఆదివారం పలు పూజలు జరిగాయి. ఇందులో భాగంగా సహస్ర రెడ్ యాపిల్స్‌తో స్వామివారికి అలంకరించి పూజలు చేశారు.

ఘనంగా సత్యసాయిబాబా ఆరాధన దినోత్సవం

రావులపాలెం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): రావులపాలెంలోని సత్యసాయిబాబా సేవా కేంద్రంలో బాబా 14వ ఆరాధన దినోత్సవాన్ని నిర్వహించారు. వేకువ జాము నుంచే సుప్రభాతం, నగర సంకీర్తన, సహస్ర సాయిగాయత్రి, హోమ యజ్ఞం, పూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షుడు ఎ.కొండబాబు, స్థానిక సేవా సంస్థ చైర్మన్ కొవ్వూరి వివేకానందరెడ్డి, మన్యం పర్వత వర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.



పడమరఖండ్రికలో విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్సీ తోట

వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

కపిలేశ్వరపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కపిలేశ్వరపురం మండలంలోని అంగర -టేకి రహదారిలో పడమరఖండ్రిక గ్రామం వద్ద నిర్మించిన ఆలయంలో ఆదివారం సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. వేద పండితులు పెద్దింటి లక్ష్మీనరసింహాచార్యులు ఆధ్వర్యంలో భార్గవ తదితర అర్చకులు హోమాలు, విగ్రహ ప్రతిష్ఠ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో గ్రామ సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ సంఘపెద్దలు, పడమరఖండ్రిక, అంగర గ్రామస్తులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



భీమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి దంపతులు

భీమేశ్వరుని ఆలయంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పూజలు

ద్రాక్షారామ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి టి.రాజశేఖర్‌రావు సతీసమేతంగా దర్శించుకున్నారు. న్యాయమూర్తి దంపతులకు ఆలయ సహాయ కమిషనరు అల్లు వెంకట దుర్గాభవానీ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. న్యాయమూర్తి రాజశేఖరరావు దంపతులు భీమేశ్వరస్వామివారిని దర్శించుకుని అభిషేకం చేశారు. మాణిక్యాంబ అమ్మవారికి కుంకుమార్చన జరిపారు. దర్శనం అనంతరం వారికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందచేశారు.

యానాం ఎమ్మెల్యే అశోక్ పూజలు: భీమేశ్వరాలయాన్ని యానాం శాసనసభ్యులు గొల్లపల్లి అశోక్‌కుమార్ సతీసమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కమిషనరు అల్లు వెంకట దుర్గాభవానీ స్వాగతం పలికారు. భీమేశ్వరస్వామి, మాణిక్యాంబ అమ్మవార్లను దర్శించుకుని పూజలు జరిపారు. ఎమ్మెల్యే అశోక్ దంపతులకు వేద పండితులు వేదాశీర్వచనం అందచేశారు.

రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ

ఆలమూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): కలవచర్లలో పునర్నిర్మించిన రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠను ఆదివారం నిర్వహించారు. సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలను గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠను జరిపించారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు, సర్పంచ్ వడ్డి వెంకన్న, మాజీ సర్పంచ్ గుంటూరు సత్యనారాయణతోపాటు గ్రామపెద్దలు, కూటమిమండల నాయకులు పూజలు చేశారు.



మండపేటలో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల, కూటమినేతలు



ఆలమూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకల్లో కేట్ చేస్తున్న దృశ్యం



రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద సీఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే బండారు తదితరులు

విజనరీ నాయకుడు చంద్రబాబు

• సీఎం పుట్టినరోజు వేడుకల్లో మంత్రి సుభాష్, ఎమ్మెల్యేలు వేగుళ్ల, బండారు • కేక్ కట్ చేసిన టీడీపీ శ్రేణులు

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులకు చంద్రన్న భవన్ ద్వారా ఉద్యోగ నియామకాలు నిరంతరం కొనసాగుతాయని మంత్రి సుభాష్ అన్నారు. ఆదివారం సీఎం చంద్రబాబు 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని రామచంద్రపురం పట్టణంలో టీడీపీ నూతన పార్టీ కార్యాలయాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఉద్యోగ నియామకాలకు ఏర్పాటు చేసిన చంద్రన్న ఉద్యోగ భవన్ చాంబర్‌ను మంత్రి ప్రారంభించారు. నిరుద్యోగులు పూర్తి వివరాలతో ఉద్యోగభవన్‌కు వచ్చి ఉపాధి అవకాశం పొందవచ్చన్నారు. భారత్ హెచ్ఆర్ సాహిత ప్రెసిడెంట్ మన్మోహన్ మాట్లాడుతూ రోజుకు 50 ఉద్యోగాలు చొప్పున నెలకు 1500 ఉద్యోగాలు కల్పించడమే తమ కర్తవ్యం అన్నారు. ప్రారంభోత్సవం అనంతరం 10 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారు. 35 కంపెనీల హెచ్ఆర్‌లు ఉద్యోగ భవన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత టీడీపీ కార్యాలయాన్ని జనసేన్ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్‌తో కలసి ప్రారంభించారు. పార్టీ స్థూపాన్ని ఆవిష్కరించారు. తదుపరి చంద్రబాబు 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని కేకు కట్‌చేశారు. కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ద్రాక్షారామ బోసుబొమ్మ సెంటర్‌లో చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని కేకు కట్ చేశారు. కార్యక్రమంలో చింతపల్లి వీరభద్రరావు, డాక్టర్ ఎం.రాంబాబు, పి.సాంబశివరావు, పితాని వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

మండపేట, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలను మండపేటలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిపారు. పట్టణంలోని సూర్య ఫంక్షన్ హాల్‌లో చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు నేతృత్వంలో ఎన్‌టీఆర్ ట్రస్టు సహకారంతో ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దీన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజక వర్గం నలుమూలల నుంచి వచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలు 450 మంది వరకు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఎన్‌టీఆర్ ట్రస్టు రాజమహేంద్రవరం వైద్యులు రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 75 ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి నిరంతరం పని చేస్తున్నారన్నారు. ఆయన సారధ్యంలో తాను నాల్గవసారి ఎమ్మెల్యేగా పని చేయటం అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. రక్తదానం చేసిన వారికి ఆయన ప్రశంసా పత్రాలు అందించారు. సీఎం చంద్రబాబు పుట్టిన రోజును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కేక్‌ను కూటమి నేతల మధ్య ఎమ్మెల్యే వేగుళ్ల కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వంటిపల్లి సతీష్‌కుమార్, ఈదల నల్లబాబు, వంటిపల్లి పాపారావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

వైట్ల గజలక్ష్మి, బళ్ల లక్ష్మి, సూర్యకుమారి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

600 మందికి వైద్యసేవలు: సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ్ ద పీపుల్ ఆర్గనైజేషన్, కేటీసీ విద్యా సంస్థల సౌజన్యంతో వీఎస్ఎం కళాశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 600 మందికి అపోలో, మెడికవర్, మెడ్‌వే సంజీవని, అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యులు వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని



రామచంద్రపురంలో వాసంశెట్టి సత్యంకు కేకు తినిపిస్తున్న తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు రిష్వంత్‌రాయ్



కె.గంగవరం మండలం పామర్రులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు, మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ, టీడీపీ యువనేత వీ.సాయి కుమార్‌బాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రెడ్డి ప్రసాద్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సత్యనారాయణ, నియోజకవర్గ ఇన్‌చార్జి సాయిరాం, ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ సంజయ్, మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం టీడీపీ మండల అధ్యక్షులు యరగతపు బాబ్జి, కె.మాధవరావు, ఎం.వెంకట్రావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, కర్రి తాతారావు, కంటిపూడి శ్రీనివాస్, జాగు నెహ్రూ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలమూరు, (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు ఆలమూరులో ఘనంగా నిర్వహించారు. ఆలమూరు మెయిన్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కేక్‌ను తెలుగుదేశం పార్టీ నాయకులు కట్

రక్తదానం చేసిన యువతకు బండారు ప్రసంశలు: ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆలమూరు మండలం గుమ్మిలేరుకు చెందిన ఆరుగురు తెలుగు యువత నాయకులు రక్తదానం చేశారు. రావులపాలెంలో జరిగిన క్యాంపులో వీరు రక్తదానం అందించారు. రక్తదానం చేసిన వారికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు.

రామచంద్రపురం(ద్రాక్షారామ), (ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ చంద్రబాబు అడుగుజాడల్లో మనమంతా నడుద్దామన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్కల రిష్వంత్‌రాయ్, మాజీ ఏఎంసీ చైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణ మూర్తి, మాజీ ఎంపీపీ యాళ్ల కృష్ణారావు, గుణ్ణం వినోద్‌కుమార్, మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి,

ముందుగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ప్రారంభించారు. వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన సేవ్ ద పీపుల్ ఆర్గనైజేషన్ చైర్మన్ సుధీర్, కేటీసీ విద్యా సంస్థల చైర్మన్ చక్రవర్తికి సత్యం కృతజ్ఞతలు తెలిపారు. వైద్య సేవలు అందించిన వైద్యులు, సిబ్బందిని ఆయన సత్కరించారు.

కె.గంగవరం, (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. పామర్రులో టీడీపీ సీనియర్ నాయకుడు చుండ్రు వీవీఎస్ఎస్ చౌదరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కోటిపల్లిలో సీనియర్ నాయకుడు వెంటూరు వీర్రాఘవులు చౌదరి ఆధ్వర్యంలో కూటమి నాయకులు వేడుకలు నిర్వహించారు. ఛాయాసోమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మరో సీనియర్ నాయకుడు రేవు శ్రీను చంద్రబాబు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తూ హోమం చేశారు. కేక్ కట్ చేసి పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అముజూరులో పార్టీ మండల అధ్యక్షుడు మరివాడ చిన్నికృష్ణ, నీటి సంఘం అధ్యక్షుడు ఎనుముల గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కుందూరులో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన వేడుకల్లో కూటమి నాయకులు యర్రపోతవరం డీసీ అధ్యక్షులు నిడదవోలు సుబ్రహ్మణ్యం, మరివాడ సూరిబాబు, గొడవర్తి రామకృష్ణ, కర్రి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట, (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు కొత్తపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి, బి.భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల బాబ్జి, మిద్దే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆకుంటిత దీక్షాపరుడు చంద్రబాబు

రావులపాలెం, (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే సత్యానందరావు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పేదలకు దుస్తులు, భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు.

మిఠాయిల పంపిణీ

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి పేరవరంలో రాష్ట్ర టీఎన్‌టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముళ్లపూడి భాస్కరరావు ఆధ్వర్యంలో యువత చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. టీడీపీ మండల అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు, ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, సర్పంచ్‌లు కాయల జగన్నాధం, జుజ్జువరపు శ్యామల తదితరులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన వేడుకలను నిర్వహించారు.

వాడపల్లి వెంకన్న ఆదాయం రూ.4.50లక్షలు



వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్రేయపురం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీనెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్నప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.4,50,020 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

సినీనటి శ్రీదేవి కుటుంబ సభ్యుల పూజలు: స్వామివారి ఆలయంలో సినీనటి శ్రీదేవి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. కోర్టు సినిమా హీరోయిన్‌గా శ్రీదేవి నటించారు. ఈమె ఏడువారాల నోమును వారు ఆచరించారు. వ్రతం పూర్తికావడంతో స్వామివారికి అష్టోత్తర పూజలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

కేశవస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

ఆత్రేయపురం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ర్యాలి జగన్మోహిని కేశవస్వామి ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీనెలకొంది. వేకువజామునే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. నిత్యాన్నదాన పథకాన్ని ప్రారంభించారు. రూ.1.40 కోట్లు డిపాజిట్లు సేకరించారు. ప్రతిరోజూ 200 మందికి పైగా భక్తులు స్వామివారి అన్నప్రసాదం స్వీకరిస్తున్నారు. శనివారం 1000 నుంచి 1200 మంది, ఆదివారం 500 నుంచి 800 మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదం స్వీకరిస్తున్నట్లు ఆలయ ఈవో బీహెచ్‌వీ రమణ మూర్తి తెలిపారు.



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

షిర్డీసాయికి వెండి చత్రం అందజేత



వెండి చత్రం అందచేస్తున్న వాద్రేవు రాజరాజేశ్వరి

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం పట్టణంలో శివాలయం పార్కు వద్ద ఉన్న కోదండరామాలయంలో ఉన్న షిర్డీసాయికి స్థానిక వాద్రేవు రాజరాజేశ్వరి రూ 2.20 లక్షలు విలువ చేసే వెండి చత్రం అందచేశారు. దివంగత వాద్రేవు సుబ్బలక్ష్మీ జ్ఞాపకార్థం వాద్రేవు శ్రీరామ్మూర్తి సతీమణి రాజరాజేశ్వరి దీన్ని బహూకరించారు. ఆలయ అర్చకులు మద్దిరాల రాజ్‌కుమార్ వెండి చత్రానికి పూజలు చేసి బాబాకు అలంకరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు 3వ వార్డు కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, పాలూరి గోపాలకృష్ణలకు వెండి చత్రం అందచేశారు. కార్యక్రమంలో రాజరాజేశ్వరి కుటుంబ సభ్యులు 23వ వార్డు కౌన్సిలరు వాద్రేవు సాయిప్రసాద్, రత్న పద్మావతి, వాద్రేవు శ్రీనివాస్, బాను గాయత్రి, వాద్రేవు వీరేశలింగం, విన్నకోటి శ్రీనివాస్ లలిత తదితరులు పాల్గొన్నారు.

దాళ్వా కోతల్లో ఉపాధి పనులు నిలుపుదల చేయాలి

ఆలమూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): జిల్లాలో దాళ్వా కోతలు పూర్తయ్యేంతవరకు జాతీయ ఉపాధి హామీ పథకం పనులు నిలుపుదల చేయాలని గుమ్మిలేరుకు చెందిన రైతు సంఘం ప్రతినిధి యండ్ర నారాయణరావు కోరారు. దాళ్వా కోతలలో వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కూలీలు దొరకక రైతులు ఇబ్బందులు, బాధలు అనేకం ఉన్నాయన్నారు. వాటిని దృష్టిలో పెట్టుకుని దాళ్వా కోతల మే మొదటి వారం వరకు ఉంటాయని ఆ సమయం వరకు ఉపాధి పనులు నిలుపుదల చేస్తే రైతుల పనులు చేయడానికి ఉపాధి కూలీలు వస్తారని ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు గుర్తించి ఆమేరకు చర్యలు చేపట్టాలని నారాయణరావు కోరారు.

క్రీస్తు పునరుత్థాన దినం

కొత్తపేట, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా చర్చ్‌లలో ప్రత్యేక పార్థనలు జరుపగా పలువురు క్రైస్తవులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఈస్టర్ డేను జరుపుకున్నారు. కపిలేశ్వరపురం, అంగర, వెదురుమూడి, నల్లూరు, తాతపూడి, నేలటూరు, కోరుమిల్లి తదితర గ్రామ శివారుల్లో గల సమాధులను పూలతో అలంకరించారు. అక్కడ పూజలు జరిపి ప్రార్థనలు చేశారు. ఆయా గ్రామాల్లోని ఆరాధన మందిరాల్లో ప్రార్థనలు చేశారు.

ఆలమూరు, (ఆంధ్రజ్యోతి): ఈస్టర్ సందర్భంగా క్రైస్తవులు తమ పూర్వీకుల సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలమూరు, జొన్నాడ, పెనికేరు, చెముడులంక, మడికి, నర్సిపూడి, మోదుకూరు, గుమ్మిలేరు, పెదపళ్ల, చింతలూరు, సూర్యారావుపేట, బడుగువానిలంక, మూలస్థానం తదితర గ్రామాలలో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిపారు.

రాయవరం, (ఆంధ్రజ్యోతి): ఏసుక్రీస్తు పునరుత్థాన పండుగగా జరుపుకునే ఈస్టర్‌ను క్రైస్తవ ప్రార్థనాలయాల్లో ఆదివారం జరిపారు. క్రైస్తవ మత బోధకులు బైబిల్ సందేశాలను వినిపించారు. మండలంలోని 12 గ్రామాల్లో క్రైస్తవ ప్రార్థన మందిరాలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవ సమాధుల వద్ద కొవ్వొత్తులను వెలిగించి పూలతో అలంకరించి ప్రార్థనలు జరిపారు.

కె.గంగవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో క్రైస్తవులు ఈస్టర్ వేడుకలు నిర్వహించారు. ఆయా చర్చిలలో కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు.

సమాధుల వద్ద ప్రార్థనలు

మండపేట, (ఆంధ్రజ్యోతి): ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఆయా ప్రాంతాల్లో జరిపారు. తమ పూర్వీకులు సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొవ్వొత్తులను వెలిగించి అక్కడ నివాళులర్పించారు. మండపేటతోపాటు పలు ప్రాంతాల్లో ఈస్టర్‌ను జరుపుకున్నారు.



రాయవరం మండలం పసలపూడిలో ఈస్టర్ ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



ఆలమూరు మండలంలో ఈస్టర్ సందర్భంగా సమాధుల వద్ద ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

హైస్కూల్‌కు ప్రహరీ నిర్మించాలంటూ మహిళ రిలే నిరాహార దీక్ష



మండపేట, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి) కేశవరం గ్రామంలో వున్న జిల్లా పరిషత్ హైస్కూల్‌కు ప్రహరీ లేకపోవటం వల్ల ఆక్రమణలకు గురై పిల్లలకు రక్షణ లేకుండా పోతోందని సామాజిక కార్యకర్త వల్లూరి శ్రీవాణి ఆవేదన వ్యక్తం చేసున్నారు. పాఠశాలకు ప్రహరీ లేకపోవటం వల్ల పగలు విద్యాలయం, చీకటిపడితే అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారిపోతోందన్నారు. జిల్లా పరిషత్‌కు చెందిన హైస్కూల్ చుట్టు ప్రహరీ నిర్మాణం చేసేందుకు స్థానికంగా వున్న కోకోకోలా సంస్థ నిధులు ఇచ్చినప్పటికి స్థానికంగా వున్న రాజకీయాల కారణంగా అపని జరగటం లేదని ఆమె ఆరోపించారు. గోడ నిర్మాణం విషయంలో స్థానికులంతా పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి ప్రహరీ నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే వేగుళ్ల కోరినా ఫలితం లేకుండా పోయిందని ఆమె అవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు శాంతియుతంగా దీక్ష చేస్తానని తెలిపారు. ఇప్పటికే మూడు రోజుల నుంచి చేస్తున్నానని చెప్పారు. ఇప్ప టికైనా గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు ముందుకు వచ్చి ప్రహరీ నిర్మాణానికి కృషి చేయాలని ఆమె కోరారు.

ఉత్తమ ర్యాంకు సాధించిన వినోద్‌కు డీటీవో అభినందనలు



వినోద్‌ను వారి కుటుంబీకులను అభినందిస్తున్న డీటీవో శ్రీనివాస్

ఆలమూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆలిండియా 374 ర్యాంకు సాధించిన అడపా వీరవినోద్‌ను రవాణాశాఖ జిల్లా అధికారి(డీటీవో) శ్రీనివాస్ ఆదివారం అభినందించారు. పేపర్‌బాయ్ కుమారుడు వినోద్ సాధించిన ర్యాంక్‌ను తెలుసుకున్న శ్రీనివాస్ చెముడులంకలోని వినోద్ ఇంటికి వచ్చి అతనితోపాటు వారి తల్లిదండ్రులను సత్కరించి అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదివి కుటుంబానికి అండగా నిలవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. పేదింటి విద్యార్థులు చదువులో ఉన్నత స్థానాలకు చేరుకుంటే తనకి ఆనందం కలుగుతుందని అందుకే స్వయంగా ఇక్కడకు వచ్చానన్నారు.

పసలపూడిలో పేదలకు చీరలు, దుస్తుల పంపిణీ

రాయవరం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని పసలపూడి గ్రామంలో కళాన గర్ ఏసు కరుణాలయం వద్ద ఆదివారం పేదలకు చీరలు, దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాస్టర్ ఎస్.దీవెన కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రామచంద్రపురం డీఎస్పీ బి.రఘువీర్ పాల్గొని మాట్లాడుతూ పేదల పట్ల దయాగుణంతో మెలగాలని వారికి సహాయం అందజేయాలన్నారు. సమాజాభివృద్ధికి దాతల సహాయ, సహకారాలు అభినందనీయమన్నారు. అనంతరం పారిశ్రామికవేత్త చైతన్య రాజబాబు వితరణతో వృద్ధులకు చీరలు, పేదలకు బట్టలను డీఎస్పీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామచంద్రపురం వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ కర్రి వెంకటరెడ్డి, పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ డి.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



పసలపూడిలో పేదలకు చీరలు, దుస్తులు పంపిణీ చేస్తున్న డీఎస్పీ రఘువీర్